స్వయం సహాయక సంఘాల మహిళలకు యూనియన్ బ్యాంక్ రుణాలు

విశాలాంధ్ర-అచ్యుతాపురం : స్వయం సహాయక సంఘాల మహిళలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఒక గ్రూపు సభ్యులకు 20 లక్షలు రూపాయలు మంజూరు చేస్తామని బ్రాంచ్ మేనేజర్ హరికృష్ణ అన్నారు . గురువారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో విజన్ 1మాడ్యూల్ పై నాలుగు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . స్వయం ఉపాధి కల్పన కోసం పిఎంఈజిపి పిఎంఎఫ్ఎంఈ యూనిట్స్ లోన్స్ మంజూరు చేస్తామని , స్వయం సహాయక సంఘాల సభ్యులు అందరికీ బ్యాంకు ద్వారా బీమా సదుపాయాలు ఉన్నాయన్నారు . అనంతరం ఏపిఎం ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాల్లో పేదరికం లేని సమాజం కోసం మండలంలోని 65 గ్రామ సంఘాలలో 1800 స్వయం సహాయ సంఘాలలో సభ్యులకు విజన్ కలిగి ఉండేలా శిక్షణ ఇస్తున్నామని , అది అమలు కావాలంటే అన్ని గ్రామ స్వయం సహాయ సంఘాలు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో లీగల్ కంప్లైట్స్ కో ఆర్డినేటర్. జివి రమణ , సీసీలు పద్మావతి , రాజరమేష్ , నాగరాజు, సరోజినీ, రాంబాబు, దేముడు అకౌంటెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు .

పశువుల్లో లింగ నిర్ధారణ తోఎంతో మేలు

విశాలాంధ్ర-కె. కోటపాడు: లింగ నిర్ధారణ వీర్యం వలన రైతులకు ఎంతో మేలు కలుగుతుందని లింగ నిర్ధారణ వీర్యం వేసిన పశువులకు ఆడ దూడలు పుడతాయని పశు వర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. స్థానిక పశువర్ధక శాఖ కార్యాలయం ముందు పశు వైద్యులు. ఏ హెచ్ ఏ లు . పారా మెడికల్ సిబ్బంది తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యము ఖరీదు రూ.150 లన్నారు. ఈ వీర్యము వాడిన పశువులకు 90 శాతం ఆడ పెయ్యలు పుడతాయన్నారు. అవి దృఢంగా బలంగా ఏపుగా ఎదగడంతోపాటు ఎక్కువ పాలు ఇస్తాయన్నారు. సాధారణ వీర్యం ధర40 రూపాయలు అయినప్పటికీ దానివలన రైతులకు అంతగా ఉపయోగం ఉండదన్నారు. గొంతు వాపు. గోట్ ఫాక్స్ టీకాలు వెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. స్వర్ణాంధ్ర కే పి ఐ. టార్గెట్లు. పాలు. మాంసము గుడ్లు ఉత్పత్తిపై సమీక్ష నిర్వహించారు మార్చి నెలలోగా ఇచ్చిన టార్గెట్లు సిబ్బంది పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌడువాడ పశువైద్య అధికారి ఎర్రి నాయుడు. కొరువాడ పశుపద్యాధికారి సింహాచలం నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

సోమవారం గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన

విశాలాంధ్ర-కశింకోట : మండలంలోని సోమవారం గ్రామంలో వ్యవసాయ కళాశాల నైరా విద్యార్థులు ఆధ్వర్యంలో గురువారం రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ డి ఆర్ డా'సి హెచ్. ముకుందరావు పాల్గొని రైతులకు విద్యార్థులు కి ప్రస్తుతం పంటలో ఉన్న పద్ధతులు గురించి వివరించారు.ముఖ్యంగా విద్యార్థులు రైతులు నుండి వ్యవసాయం సంబంధించి అన్ని విషయాలు తెలుసుకోవాని సూచనలు ఇచ్చారు.పుస్తకాల్లో చదివింది కన్నా పొలం లో నేర్చుకుంది ముఖ్యం అని అన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన నమూనాలు ప్రపటించడం జరిగింది. డా. ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో నూతన రకాలు గురించి సూచించారు. ఈ కార్యక్రమం లో ఎ డి ఎ సుబ్రమణ్యం , రాజేంద్ర ప్రసాద్ డా. రమణ మూర్తి ఏ ఒ స్వప్న గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

విశాలాంధ్ర-పాయకరావుపేట: శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 172 మంది విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగకరమైన స్టడీ మెటీరియల్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ పి.రమేష్ బాబు, యజ్ఞవల్క్యశర్మ, కృష్ణంరాజు, సూరపు రాజు, లక్ష్మీపతి రాజు, శ్రీనివాస్, సుబ్బారావు, మామిడి వేంకటేశ్వరరావు, సుధా, సుబ్బలక్ష్మి, సాయి కుమారి తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనసేన మహిళ సీనియర్ నాయకురాలు బంతి కోళ్ల పద్మ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు కి కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సబ్బవరం గ్రామములో నివసిస్తున్నారని, నాయి బ్రాహ్మణ సంఘ సమస్యలు చర్చించుకొనుటకు, మరియు సమావేశాలు ఏర్పాటు చేసుకొనేందుకు తమకు ఎటువంటి భవనము లేదని,దీనివల్ల తాము చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. శ్రీ దుర్గాదేవి నాయీబ్రాహ్మణ సేవాసంఘం" (రి?నెం.166/2024), వారికి కమ్యూనిటీహాలు నిర్మించుకొనుటకు గాను సబ్బవరం గ్రామంలో ఎక్కడైననూ, య0-10సెంట్లు విస్తీర్ణం గల స్థలమును మంజూరు చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇందల వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు, టి. శేఖర్, కిల్లి వెంకట సత్యనారాయణ, పల్లి మంగరాజు,కొల్లి కృష్ణ, మేడపాటి రాము, తమరాన సత్యనారాయణ, జి. మన్మధరావు, ఎన్.కొండబాబు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వారం రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరం ముగింపు సందర్భంగా గురువారం అంకుపాలెం గోవిందమ్మ కాలనీలో ఉచిత వైద్య సేవలు అందజేశారు. డాక్టర్ లక్కరాజు హరిబాబు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏ.ఎన్.ఎమ్ కె.అప్పలనరసమ్మ, ఆశా వర్కర్ రామలక్ష్మి తదితరులు ఆధ్వర్యంలో గోవిందమ్మ కాలనీ లో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో ఉచిత వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగ్రికల్చరల్ అసిస్టెంట్ వంశీ ప్రియా ముగింపు సమావేశానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ గారు, అప్పలనాయుడు మాల్యాద్రి, రత్న భారతి హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిబి. పిచ్చమ్మ ఆధ్వర్యంలో గ్రామాల్లో వారం రోజులు పాటు సేవలు అందించిన వాలంటీర్ లను అభినందించారు, ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలకు సహకరించిన గ్రామ సర్పంచ్ పరమేశ్వరి, గారికి, మాజీ సర్పంచ్, అన్నివిధాలుగా సహకరించిన గ్రామస్తులకు ప్రోగ్రామ్ ఆఫీసరు బి. పిచ్చమ్మ గారు కృతజ్ఞతలు తెలిపారు.

51 మందికి పిహెచ్‌సిలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రావికమతం : కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం చీమలపాడు శివారు చలిసింగం గిరిజన గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 51 మంది కి పి హెచ్ సి వైద్యాధికారి సురేఖ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణి చేసారు. అలాగే సుమారు 10 మందికి రక్త నమోనాలు సేకరించారు. ఎవ్వరికి ఎటువంటి జ్వరాలు లేవని నిర్ధారించారు.ఈ సందర్భంగా వైద్యాధి కారి సురేఖ మాట్లాడుతూ స్క్రబ్ టైపస్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. స్క్రబ్ టైపస్ వ్యాధి రీకెట్స్ యా బ్యాక్టీరియా కలిగి ఉన్న మైట్స్ యొక్క లార్వా మనిషికి కుట్టిన పది రోజులకు ఈ వ్యాధి వస్తుందన్నారు. గడ్డి ప్రదేశం మట్టి లో ఈ మైట్స్ ఉంటా యని పొలం పనులు, మట్టిలో తిరుగు తూ పనిచేసినప్పుడు ఇవి కుట్టడం వలన ఈ వ్యాధి వస్తుందని ఆమె వివరించారు. దీని యొక్క లక్షణాలు తీవ్రమైన తలనొప్పి జ్వరం, ఒంటినొప్పులు,శరీరం పై దద్దుర్లు కంటి కలక వంటి లక్షణాలు ఉంటాయని, పిల్లలు పెద్దలకు చర్మంపై మైట్ లార్వా కుట్టిన చోట నల్లని పేచ్చుల తో ఉంటుందని జ్వరము తగ్గకపోతే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి రక్త పరీక్ష చేయించు కోవాలని సూచించారు. సకాలం లో వైద్యం పొందితే తగ్గు ముఖం పడుతోంద ని పేర్కొన్నారు. అంటు వ్యాధి కాదన్నా రు.కానీ అశ్రద్ధ చేయకూడదని తరచూ జ్వరం వచ్చిన వెంటనే వైద్యాధి కారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు ,ఎం ఎల్ హెచ్ పి జోషిని, లక్ష్మి, ఏఎన్ఎం భవాని, గోవిం దు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు..

జిల్లాలో 2025-26 రబీ సీజను కు 14559 మెట్రిక్ టన్నుల యూరియాకు ప్రణాళిక

జిల్లా వ్యవసాయ సంచాలకులు డా. ఎం.ఆశా దేవి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లాలో రబీ సీజన్ 2025-26గాను, అన్ని పంటలకు అవసరమైన 14559 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ సంచాలకులు శ్రీమతి డాక్టర్. ఎం. ఆశా దేవి తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 2171 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభనిల్వలు అందుబాటు లో ఉన్నాయన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు 8824 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 7120 మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు అందుబాటులో ఉంచామనిఈ డిసెంబర్ ఆఖరికి 1704 మెట్రిక్ టన్నులు యూరియా జిల్లాకి వస్తుందని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి ఈ డిసెంబర్ 10 వరకు 5287 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని తెలిపారు. నేటి నుండి రాబోయే 21 రోజులకుగాను 1704 మెట్రిక్ టన్నుల యూరియా అవసరంకాగా, ప్రస్తుతం 1375 మెట్రిక్ టన్నుల యూరియా కోఆపరేటివ్ సొసైటీలలో, ఆర్.ఎస్.కె లలో, మార్క్ ఫెడ్ గోదాములలో,రిటైల్/హోల్ సేల్, కంపెనీ గోదాములలో ఎరువునురైతాంగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా లో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని. అవసరమైన యూరియా దిగుమతులు సంతృప్తి కరంగా ఉన్నాయని . రాబోయే పంట కాలం లో కూడా యూరియా కు ఎటువంటి కొరత రాదని తెలిపారు. నూతనంగా రూపొందించ బడిన సాంకేతికంగా అభివృధి పరచిన నానో యూరియా, నానో డి.ఎ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ఎరువులను కొనుగోలు చేసినప్పుడు బస్తా పై ముద్రించిన ఎం.ఆర్.పి ధరలను చూసుకుని, దాని ప్రకారము పైకము చెల్లించి, తప్పని సరిగా డీలరు నుండి రసీదు పొందాలని తెలిపారు.ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువులు కృత్రిమ కొరత సృష్టించినా,ఎరువులను మళ్లింపుచేసిన, ఎం ఆర్ పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన లైసెన్స్ లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారంవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆశా దేవి తెలిపారు.

కనీస మౌళిక సౌకర్యాలు లేని అచ్చంపేట గ్రామం

విశాలాంధ్ర-నాతవరం : నాతవరం మండలం సరుగుడు పంచాయతీ అచ్చంపేట గ్రామంకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. సరుగుడు పంచాయతీ అచ్చంపేట గ్రామ ప్రజలు ముఖ్యంగా త్రాగు నీటి సమస్య గ్రామంలో వాటర్ ట్యాంకు పాడై సుమారు మూడు నెలలు అవుతున్న పట్టించుకున్న నాథులు లేరంటూ ప్రజలు అంటున్నారు. కరెంట్ సమస్య గ్రామాన్ని వెంటాడు తుందని, గ్రామంలో కనీస సీసీ రోడ్డు సదుపాయం లేదని, అదేవిధంగా 15 సంవత్సరాలుగా అంగన్వాడీ బిల్డింగ్ పూర్తి చేయకుండా ఉంచారని ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా గురువారం నాతవరం మండలం సిపిఐ పార్టీ సెక్రటరీ వారి బృందం, అచ్చంపేట, కృష్ణాపురం గ్రామాలలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన అచ్చంపేట గ్రామ పరిస్థితి మారలేదని, కనీస మౌలిక సదుపాయాలు నోచుకోని స్థితిలో ఉన్నారని అన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు మేలుకొని అచ్చంపేట, కృష్ణాపురం గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకపోతే భారీ స్థాయిలో ఉద్యమిస్తామని అన్నారు. అచ్చంపేట గ్రామంలో ప్రజలు గేడ్డల ద్వారా వచ్చిన నీళ్లు తాగుతున్నారని, ప్రభుత్వం మంచినీటి వాటర్ ట్యాంక్ ను నిర్మించాలని కోరారు. అదే విధంగా అచ్చంపేట, కృష్ణాపురం గ్రామ ప్రజలకి సరైన వైద్య సేవలు అందించాలని అన్నారు.

ఎస్సి హాస్టల్ లలో బాలికల రక్షణ కు చర్యలు..

విశాలాంధ్ర-రావికమతం : రావికమతం ఎస్సి బాలికల హాస్టల్ లలో బాలికలు హాస్టల్ వదిలి వెళ్లి పోవడం పై జిల్లా అధికారులలో కదలిక వచ్చింది. కోతుల దాడులకు భయపడి సుమారు 20 మంది బాలికలు హాస్టల్ ఖాళీ చేయడం పై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామానందం స్పందించారు. జిల్లా,మండల స్థాయి అధికారులకు లేఖలు రాసారు.కోతులను నివారించి హాస్టల్ లలో బాలికలకు రక్షణ కల్పించాలని కోరుతూ రావికమతం గ్రామ పంచాయితీ, మండల అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి తో పాటు నర్సీపట్నం డివిజనల్ లెవెల్ అభివృద్ధి అధికారికి లేఖలు రాసారు.

హాస్టల్ ను సందర్శించిన నర్సీపట్నం ఏ ఎస్ డబ్ల్యూ బాబురావు....

రావికమతం ఎస్సి బాలికల హాస్టల్ ను నర్సీపట్నం ఏ ఎస్ డబ్ల్యూ బాబురావు బుధవారం రాత్రి సందర్శించారు. బాలిక లు హాస్టల్ వదిలి ఇళ్లకు వెళ్లి పోవడం ఆయన విచారం వ్యక్తం చేసారు.హాస్టల్ వదిలి వెళొద్దన్నారు, కోతుల బెడద లేకుండా నిర్మూలిస్తామని బాలికలకు ధైర్యం చెప్పారు. బాలికలకు రక్షణ కొరవడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాలికల తల్లి తండ్రులు బాలికల ను ఇళ్ళు తీసుకు పోవడం పై ఆయన ఆరా తీశారు. ఈ సమస్య పై హాస్టల్ మేట్రిన్ లలిత, సిబ్బందితో మాట్లాడారు. కోతులు వలన ఎదురవుతున్న ఇబ్బందులను బాలికలు ఏఎస్ డబ్ల్యూ కు వివరించారు. కోతులకు భయపడి ఇప్పటికే 20 మంది హాస్టల్ విడిచి ఇళ్లకు వెళ్లిపోయారని ఆయన కు వివరించారు. కోతులను నిర్మూళించ కుండా, రక్షణ చర్యలు తీసుకోకపోతే ఇదే పరిస్థితి కొనసాగితే తాము కూడా హాస్టల్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతామని మరి కొందరు బాలికలు ఏఎస్ డబ్ల్యు వద్ద స్పష్టం చేశారు. కోతులు బెడద లేకుండా చర్యలు తీసుకుంటాం. కోతులకు భయపడి ఎవరూ హాస్టల్ను విడిచి ఇళ్లకు వెళ్లొద్దని బాలికలు అందరికీ ధైర్యం చెప్పారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల కు కాపలాదారుగా పగటి పూట మగ వర్కర్ . రాత్రి వేళ హాస్టల్ లోని మహిళా నైట్ వాచ్మెన్ తో పాటు అదనంగా మరొక మహిళా వాచ్మెన్ హాస్టల్ కు అటాచ్ చేస్తామని చెప్పారు. అంతకు ముందు ఆయన రాయపాడు, పెదగరువులోని కోతుల దాడిలో గాయపడిన గిరిజన బాలికలు స్నేహ, మంగ ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. గాయాలు

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-వి.మాడుగుల: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, పంచాయతీ కార్మికులకు హెల్త్ అలవెన్స్ 4వేలు, గుర్తింపు కార్డులు, కనీస వేతనం 21వేలు, పిఎఫ్ ఇఎస్ఐ అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మాడుగులలో గురువారం ఆందోళన చేశారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో ఏఓ జీ.గోపాలరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ నాయకుడు ఆర్.దేవుడు నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కే.భవాని, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ మాడుగుల మండలంలో ఉన్న పంచాయతీ కార్మికులకు వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోర్టు ఇచ్చిన జీవోను అమలు చేయాలని పంచాయతీ కార్మికులకు అరకొర జీతాలు కూడా ప్రతి నెల ఇవ్వలేదు జీతాలు సకాలంలో రాక కొత్త అబీవిలు పుట్టక పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నెలనెలా హెల్త్ అలవెన్స్‌తో పదివేల రూపాయలు ఇవ్వాలని, కనీస వేతనాలు 21000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని విదులో నుంచి తొలగిపోయిన కార్మికులను తిరిగి విదులోకి తీసుకోవాలని, మూడు నెలల నుండి 8 నెలల వరకు జీతాలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే కార్మికులకు చెల్లించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని పంచాయతీ కార్మికులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ యూనియన్ కార్యదర్శి ఏల్చూరి ఈశ్వరరావు, అప్పారావు కామరాజు కృష్ణ, సూరిబాబు అధిక సంఖ్యలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్ లోనే యధావిధిగా కొనసాగించాలి

నాల్గవ రోజు వైసీపీ రిలే దీక్షలో బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర-మునగపాక: మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్ లోనే యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ తో వైసీపీ ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ మునగపాకలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం సమీపంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి.ఈ మేరకు మండలంలో తోటాడ,సిరసపల్లి,రామగిరి,చెర్లోపాలెం,గవర్ల అనకాపల్లి,వెంకటాపురం గ్రామాలకు చెందిన వైసీపీ ప్రజా నాయకులు,కార్యకర్తలు నాల్గవ దీక్షలో కూర్చున్నారు.దీక్షా శిబిరాన్ని వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ సమయన్వ యకర్త బొడ్డేడ ప్రసాద్ సందర్శించి దీక్షలో కూర్చున్న వారికి పూలమా లలువేసి సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల అ బి. (ప్రా య ం ం , (ప జా సేకరణ,గ్రామసభలో పంచాయతీ తీర్మాణం వంటివి లేకుండానే మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో చేర్చడం అన్యాయమని,కూటమి ప్రభుత్వం దీని పై పునరాలోచన చేసి ఈ చర్యను విరమించుకోవాలన్నారు.ఈ కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని ఆ భగవంతుడు సింహాద్రి అప్పన్న స్వామి వారి సేవగరిడి ద్వారా ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంట కోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు,మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు, సర్పంచ్లు దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు,కాండ్రేగుల నూకరాజు, సుందరపు తాతాజీ,దిమ్మల అప్పారావు, భీశెట్టి గంగ అప్పలనాయుడు,ఎంపీటీసీ సూరిశెట్టి రాము,మాజీ జడ్పీటీసీ మళ్ల సంజీవరావు,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు,వైసీపీ నాయకులు నరాలశెట్టి సూర్యనారాయణ, దొడ్డి బాలాజీ,ఆడారి కాశీబాబు పాల్గొన్నారు.

షిరిడి సాయి ఆలయానికి 10వేల విరాళం

విశాలాంధ్ర-వి.మాడుగుల: మండలంలో ఎం.కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీషిరిడి సాయిబాబా ఆలయానికి గ్రామానికి చెందిన జాజిమొగ్గల నాయుడు జ్ఞాపకార్థం అతని భార్య మణి కుమారుడు నరేష్ కలిసి రూ.10వేల విరాళంగా ఆలయ నిర్వాహకులు కోఆపరేటివ్ మాజీ అధ్యక్షులు పడాల అప్పలనాయుడుకు గురువారం అందించారు. నూతనంగా నిర్మిస్తున్న షిరిడి సాయి ఆలయానికి విరాళాలు అందించాలని పడాల అప్పలనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో మజ్జి లక్ష్మి, జాజిమొగ్గల రేవతి, పడాల కొండమ్మ పాల్గొన్నారు.

పదో తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

గురుకుల పాఠశాలల సమన్వయ అధికారిణి గ్రేసి

విశాలాంధ్ర-సబ్బవరం: పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా వర్క్ షాప్ లో 65 మంది టీచర్లు, ఐదుగురు ప్రిన్సిపల్ పాల్గొని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను తయారు చేశారని ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల గురుకుల పాఠశాలల సమన్వయ అధికారిణి బి. గ్రేసి అన్నారు. మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో గురువారంనిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాలకు చెందిన తెలుగు, ఇంగ్లీష్ మరియు హిందీ సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ ను సమన్వయం చేసి, ఉపాధ్యాయులకు విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం లేకుండా పూర్తి నమ్మకంతో పరీక్షలు రాయించే విధానంపై ప్రత్యేక శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడంలో మానసికంగా మరియు శారీరకంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. అలాగే చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, వారిని కూడా ఉత్తీర్ణుల దిశగా తీసుకెళ్లే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ సి.హెచ్. కేశవరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో ముఖ్య వ్యాపారం కేంద్రమైన అడ్డురోడ్డులో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అడ్డురోడ్డు శాఖ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు .ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ...తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు .ఈకార్యక్రమంలో విశాఖపట్నం సంస్థ అధ్యక్షుడు కృష్ణంరాజు ,గాజువాక సంస్థ అధ్యక్షుడు సుబ్బరాజు ,స్థానిక శాఖ ప్రతినిధులు రాజన్ రాజు,రాముబాబు,మధు వర్మ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

కూరగాయల వ్యాపారస్తులు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పాయకరావుపేట: షుగర్ వ్యాధి కారణంగా కాలులో కొంతభాగాన్ని తొలగిం చుకుని ఆపరేషన్ చేయించుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు భజంత్రీల శివకు కూరగాయల వ్యాపారస్తులు ఆర్థిక సహాయం చేశారు. శివకు జరిగిన ఆపరేషన్ తెలుసుకున్న వ్యాపారస్తులు రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, గొర్రెల రాజబాబు, జూరెడ్డి ప్రసాద్, జూరెడ్డి చిరంజీవి, కోరుబిల్లి సత్తిబాబు, కోలా శ్రీను, కురుప్రోలు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని ఒంపోలు గ్రామంలో రూ.10లక్షల అంచనా వ్యయంతో రెండు చోట్ల సీసీ నిర్మాణం చేపట్టినట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరశురామ్ తెలిపారు. యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో మంజూరైన ఈ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి గురువారం పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఒంపోలు గ్రామ సర్పంచ్ సూరీ అప్పారావు,కూటమి నాయకులు ఉల్లింగల గోవింద,వరసత్య నాగేష్,బొండా నాగేశ్వరరావు,బొద్దపు సాంబశివ,సత్తిబాబు, తోట బాలరాజు, పూర్ణచంద్రరావు, బొద్దపు ఈశ్వరరావు,తోట సీతారాం, గనిరెడ్డి విజయ్,దాసరి మోహనరావు, మారిశెట్టి నాగ వెంకట సత్యనారాయణ,దాసరి భూషణ్, శ్రీనివాసరావు, జగ్గ సత్యనారాయణ, మంత్రి గణేష్,పుర్రె శ్రీనివాసరావు,రంగనాయకులు,ఉల్లింగల రమణ,ఉల్లింగల అప్పారావు,ఉల్లింగల దేవుళ్ళు,అప్పలనాయుడు,ఉల్లింగల శ్రీను పాల్గొన్నారు.

గాంధీనగర్ మూడో వీధిలో కూలిన కల్వర్టు

పరిశీలించిన జోనల్ కమిషనర్ చక్రవర్తి

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణంలోని నిర్మాణదారులు, బిల్డర్స్ ఇస్తానుసారంగా భారీ వాహనాలతో నిర్మాణ సామగ్రిని తరలిస్తూ రోడ్లు, కాలువలు ధ్వంసం అయ్యే విధంగా వ్యవహరిస్తున్నారు. అందులో భాగంగానే గాంధీనగర్ మూడో వీధి లో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ కు అవసరమైన బిల్డింగ్ మెటీరియల్ తీసుకు వెళ్తున్న భారీ లారీ కాలువపై నుండి వెళ్లడంతో కాలువ కుప్ప కూలి మూసుకు పోయింది. దీంతో మురుగునీరు రోడ్డుపైకి ప్రవహిస్తుంది. స్థానికులు జీవీఎంసీ కార్యాలయం ఫిర్యాదులు చేయడంతో జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి గురువారం కల్వర్టు కూలిన ప్రదేశానికి వచ్చి పరిశీలించి అపార్ట్మెంట్ యజమానికి ఫోన్లో హెచ్చరించారు. కూలిన కల్వర్టును తక్షణం పునరుద్ధరించాలని లేనిపక్షంలో బిల్డింగ్ నిర్మాణాన్ని ఆపుతామని హెచ్చరించారు. ఆయన వెంట టిపిఓ వరప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

బాల్య వివాహాలకు సహకరించవద్దు

విశాలాంధ్ర-వి.మాడుగుల: బాల్య వివాహాలను ఎవరూ సహకరించ రాదని మాడు గుల సిడిపిఓ జీ.ఎర్రయ్యమ్మ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాల్యవివాహాలు నియంత్రించేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టిందన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా జరిగే అనర్ధాలను విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం భేటీ బచావో...బేటి పడావో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్ఛార్జ్ ప్రిన్సిపాల్ బి.నారిబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వి.ఈశ్వరమ్మ, ఎస్‌కే.హసీనాబేగం, జీవి.రమణి. పి.చిన్నమ్మలతో పాటు అంగన్వాడి కార్యకర్తలు ఎన్.కొండాజీ, ఎల్.వరలక్ష్మి, కే.జగదీశ్వరి, బి.ఉమా పాల్గొన్నారు.

దేవస్థాన చైర్మన్ ను పరామర్శించిన గండి బాబ్జి

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని బంగారమ్మ పాలెం లింగాల తిరుగుడు సోమలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ దొడ్డి రామ వెంకట సత్యనారాయణ అనారోగ్య సమస్యతో బాధపడుతూ విశాఖలోని పినాకిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ గ్రోవర్స్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గండి బాబ్జి పినాకిల్ హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స పొందుతున్న సత్యనారాయణ ను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పి అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.అయన వెంట సర్పంచ్ దాడి లావణ్య కన్నం నాయుడు ఉన్నారు.